## క్లుప్తంగా

### ఓటరు దరఖాస్తుల పరిశీలన



పెద్దకొత్తపల్లి: ఇటీవల ఓటరుగా నమోదు చేసుకున్న నూతన దరఖాస్తులను బుధవారం తహసీల్దార్ యూసూఫ్‌అలీ, బీఎల్‌ఓలు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన వారికి ఓటు హక్కు కల్పిస్తామని పేర్కొన్నారు. 25 సంవత్సరాలలోపు ఉన్నవారికి మాత్రమే అర్హులుగా అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకటేశ్వర్లు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

### బడిలో చేరిక

మన్ననూర్: బల్మూర్ మండల కేంద్రానికి చెందిన ఆదివాసి చెంచు బాలుడు కాట్రాజు నరహరి రెండేళ్ల కిందట మండలంలోని ఓ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి వరకు చదివి పాఠశాల మానేశాడు. బాలుడి తండ్రి మృతి చెందడంతో తల్లికి చేదోడుగా ఉంటూ గ్రామంలో కూలీ పనులకు వెళ్తున్నాడు. సంస్థ మొబిలైజర్ ఖయ్యూం గమనించి బాలుడి తల్లి కాట్రాజు బాలమ్మతో మాట్లాడి బాలుడిని బడికి పంపించే విధంగా ఒప్పించారు. అనంతరం మన్ననూర్‌లోని పీటీజీ పాఠశాలలో బాలుడికి 5వ తరగతిలో చేర్పించారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

అమ్రాబాద్: మండలంలోని తెలుగుపల్లిలో మంగళవారం రాత్రి రావుల తిరుపతయ్య(55) అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మృతదేహంపై ప్రభుత్వవిప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, వెంకటయ్య ఉన్నారు.

తాడూరు: మండలంలోని గుంతకోడూరులో లక్ష్మయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం మృతుడి కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు యారరమేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట రాజుగౌడ్, కేశవులుగౌడ్, ఆంజనేయులు, భాస్కర్, బొందయ్య ఉన్నారు.

### ఎక్సైజ్ అధికారుల దాడులు



పెద్దకొత్తపల్లి: మండలంలోని మారేడుమాన్‌దిన్నె, చంద్రబండతండాలలో బుధవారం నాగర్‌కర్నూల్ డీటీఎఫ్ సీఐ పరమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 1940 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఆరు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. 870 కిలోల బెల్లాన్ని పట్టుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. దాడులలో ఎస్‌ఐ రవి, అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బిజ్జ శ్రీనివాసులు



నాగర్‌కర్నూల్‌రూరల్: ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బిజ్జ శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎంపిక చేసి నియామక పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్‌లో రెండు రోజులుగా నిర్వహించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిజ్జ శ్రీనివాసులు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా నాయకులు మారేడు శివశంకర్, బాలపీరు, ఆంజనేయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

### అభివృద్ధి పనులపై సమీక్ష



చారకొండ: మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ జయసుధ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉపాధి కూలీలు, వివరాలు, గ్రామాల్లో నర్సరీ, అభివృద్ధిపై సమీక్షించారు. గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీఓ వెంకటేష్, ఏపీఓ లక్ష్మయ్య, ఉపాధి టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# ప్రమాదకరంగా మలుపులు



నాయనోనిపల్లికి వెళ్లే దారిలో..



పెద్దకొత్తపల్లి నుంచి యాపట్లకు వెళ్లేదారిలో ఉన్న రోడ్డు మలుపు

పెద్దకొత్తపల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారుల మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. గ్రామాలకు వెళ్లే వాహనదారులు ప్రమాదాలబారిన పడి గాయాలపాలవుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ఇష్టానుసారంగా మలుపులు నిర్మించడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూలమలుపుల వద్ద కనీసం సూచికబోర్డులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించారు. రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసినా ప్రమాదాలు నివారించవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలం నాయనోనిపల్లి మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆదివారం నాయనోనిపల్లి మైసమ్మ జాతరకు వచ్చే భక్తులు అధికంగా ఉంటారని దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా యాపట్ల, చిన్నకొత్తపల్లి, మహాసముద్రం, దేవినేనిపల్లి గ్రామాల వద్ద రోడ్డు మలుపులు ఎక్కువగా ఉన్నాయి. ప్రతి నిత్యం ఈ రహదారులగుండా వేలాది వాహనాల రాకపోకలు కొనసాగిస్తాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకొని మలుపుల వద్ద స్పీడ్‌బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



మండలంలోని నాయనోనిపల్లి, యాపట్ల, చిన్నకొత్తపల్లి, దేవినేనిపల్లి గ్రామాల రోడ్ల వెంట ఉన్న మలుపుల వద్ద ప్రమాదపు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు.

– రాములు పెద్దకొత్తపల్లి

# నామమాత్రంగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ శాంతాబాయి

అచ్చంపేట రూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షతన నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు సమావేశానికి హాజరై ప్రగతి పనులను చదివి వినిపించారు. ఎలాంటి సమస్యలపై చర్చ జరగలేదు. అంగన్‌వాడీ కేంద్రాలు ఏజెన్సీ ప్రాంతంలో సక్రమంగా తెరవడం లేదని, చిన్నారులు, గర్భిణులకు ఎలాంటి పోషకాహారం అందించడం లేదని ఘనపూర్ ఎంపీటీసీ సభ్యుడు హరిలాల్ సభ దృష్టికి తీసుకెళ్లారు. అంగన్‌వాడీ టీచర్లు స్థానికంగా ఉండటం లేదని వివరించారు. పలు శాఖల అధికారులు గైర్హాజరు కాగా మరికొన్ని శాఖల నుంచి కింది స్థాయి సిబ్బంది హాజరయ్యారు. తూతూ మంత్రంగా సమావేశం కొనసాగింది. ఎంపీడీఓ మధుసూదన్‌గౌడ్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు లోక్యానాయక్, హరిలాల్, వివిధ శాఖల అధికారులు ఆంజనేయులు, మధు, కృష్ణయ్య, కమల, విజయ తదితరులు పాల్గొన్నారు.

### డీఈఓకు సన్మానం



కందనూలు: జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో పీహెచ్‌డీ పట్టా పొందిన డీఈఓ గోవిందరాజులును బీటీఏ ఉపాధ్యాయ సంఘం నాయకులు బుధవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో బీటీఏ సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి నిరంజన్, ప్రధాన కార్యదర్శి పచ్చిపాల సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి కొంగరి జానయ్య, ఉపాధ్యక్షుడు నలవాల అర్జున్, కూరాకుల ఆంజనేయులు, కృష్ణారెడ్డి, రాజశేఖర్ రావు, వెంకటేశ్వరశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ: కార్యకర్తలకు అండగా ఉంటానని కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కల్వకుర్తిలో గులాబీ జెండాను ఎగురవేద్దామని, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చేద్దామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ సత్యం, నాయకులు వెంకటేశ్వర్‌రావు, పోతేపల్లి వెంకట్‌రెడ్డి, జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, నిరంజన్, భాస్కర్‌రావు, వెంకటయ్యముదిరాజ్, మల్లయ్యముదిరాజ్, దేవేందర్‌ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్, ఆనంద్, ప్రవీణ్, శేఖర్, ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక

వెల్దండ: మండలంలోని కంటోనిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బుధవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నాయకుడు తిరుపతిరెడ్డికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ చైర్మన్ సత్యం, ఉపసర్పంచ్ నిరంజన్, వెంకటయ్య ముదిరాజ్, మల్లయ్య, నిరంజన్, రాము, సాల్యానాయక్, కృపానందం, వెంకటేష్ ఉన్నారు.

బీజేపీలోకి..

కొల్లాపూర్: పెద్దకొత్తపల్లి మండలం నారాయణపల్లి గ్రామానికి చెందిన పలువురు బుధవారం బీజేపీలో చేరారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు సమక్షంలో బీజేపీ గూటికి చేరారు.

కాంగ్రెస్‌లోకి..

మండలంలోని కుడికిళ్ల, అంకిరావుపల్లి గ్రామాలకు చెందిన పలువురు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో చేశారు.

# బీఎస్పీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి



పెద్దపల్లిలో ప్రచారం చేస్తున్న కొత్తపల్లి కుమార్

తాడూరు: మండలంలోని ఇంద్రకల్, యాదిరెడ్డిపల్లి గ్రామాలలో నాగర్‌కర్నూల్ బీఎస్పీ అభ్యర్థి కొత్తపల్లి కుమార్ నాయకులతో కలిసి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఏనుగు గుర్తుపై ఓటు వేయాలని కూలీలను అభ్యర్థించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏకమైతే అగ్రవర్ణాల ఆధిపత్యం ఉండదని సూచించారు. బీఎస్పీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కూలీలను కోరారు. కార్యక్రమంలో బాలు, పృథ్వీరాజు, బంగారయ్య, తిరుపతయ్య, మల్లేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లిలో బుధవారం నాగర్‌కర్నూల్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో రెడ్డపాకుల శివశంకర్, పృథ్వీరాజు, హర్ష, బాలనాగయ్య, రాజేష్, రాముడు, రమేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

### పసిపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ



వీపనగండ్ల: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న పసిపిల్లల్లో తక్కువ బరువు ఉన్నవారిని గుర్తించి అదనపు పౌష్టికాహారం అందించి వారు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. బుధవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో విలేజ్‌హెల్త్ న్యూట్రిషన్ డే సందర్భాన్ని పురస్కరించుకొని చిన్నారుల బరువులు కొలిచారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడా పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించి పసిపిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుగుణబాయ్, సువర్ణ, కమల, మహేశ్వరి, ఎల్లమ్మ, కృష్ణమ్మ, మాధవి, పారిజాత, చంద్రకళ, లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాపూర్ వాసికి పీహెచ్‌డీ పట్టా ప్రదానం



పట్టా అందుకుంటున్న సైదులు

పెద్దకొత్తపల్లి: దేవల్‌తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రజాసంబంధాల అధికారి పొన్నోజు సుధాకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. ఓయూ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ సీఎల్ విశ్వేశ్వరావు పర్యవేక్షణలో నూతన వ్యవసాయ పరిజ్ఞానం, వంగడాలు, మాస్ మీడియా పాత్ర కమ్యూనికేషన్ సవాళ్లు, కేస్‌స్టడీ అన్న అంశంపై పరిశోధనలకు గుర్తింపుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. మంగళవారం ఓయూ స్నాతకోత్సవంలో అమెరికాకు చెందిన అడోబ్‌సంస్థ సీఈఓ డాక్టర్ శాంతన్ నారాయణ్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, దేవల్‌తిరుమలాపూర్ సర్పంచ్ సత్యం, ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డిలు సుధాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

లింగాల: మండలంలోని మగ్దూంపూర్‌కు చెందిన కేతావత్ సైదులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్వకుర్తిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లా బంజారాలకు సంబంధించి మౌలిక కథనాలు–పరిశీలన అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఓయూలో డాక్టరేట్ అందుకున్నారు. బుధవారం సర్పంచ్ హన్మంతునాయక్, గ్రామస్తులు సైదులకు అభినందనలు తెలిపారు.





పట్టా అందుకుంటున్న సుధాకర్

### ఆలయ భూములు మింగిన వారికి గుణపాఠం

వీపనగండ్ల: అక్రమ సంపాదనే లక్ష్యంగా పెట్టుకొని బ్యాంకులను లూటీ చేయడంతో పాటు ఆలయ భూములను కబ్జా చేయాలని చూసిన నాయకులకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ గతంలో అధికారాన్ని వెలగబెట్టిన కొందరు నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి సహకారంతో సింగోటం, గోపాల్‌దిన్నె లింక్ కాల్వకు నిధులు మంజూరు చేయించామని, రోడ్లు, కాల్వల నిర్మాణానికి కృషి చేశామన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణం, నర్సింహస్వామి ఆలయ అభివృద్ధి, గోవర్ధనగిరికి డబుల్ బీటీ రోడ్డు పూర్తి చేయించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ రామన్‌గౌడ్, తారాసింగ్, అభిలాష్‌రావు, భాస్కర్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, సత్యనారాయణగౌడ్, కరుణాకర్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, తేజారెడ్డి, సురేష్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, సాయిరాం, సురేందర్‌రెడ్డి, సాయిబాబా పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం



అమ్రాబాద్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

అమ్రాబాద్: అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థి ముఖ్యమంత్రి అవుతారని వివరించారు. యువకులు బీజేపీవైపు చూస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోలి రాజు, మహేష్, శంకర్, నాగరాజు, రాఖీ, ప్రశాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



బీజేపీలో చేరుతున్న తుమ్మలకుంటతండా బీఆర్‌ఎస్ నాయకులు

వెల్దండ: మండలంలోని తుమ్మలకుంటతండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం కల్వకుర్తి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ యెన్నం శేఖర్‌రెడ్డి సమక్షంలో పార్టీ చేరారు. కల్వకుర్తిలో బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీలో చేరిన వారిలో పార్టీలో చేరిన నాయకులు సురేష్, శరత్, ఈశ్వర్,రూప్‌సింగ్, తిరుపతి, పాండు, గోపాల్, రవి, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో రాఘవేందర్‌గౌడ్, దుర్గా ప్రసాద్, పరమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇస్తాం



లింగాల మండలం దారారంలో ఓటర్లతో మాట్లాడుతున్న వంశీకృష్ణ



తాడూరులో మాట్లాడుతున్న రాజేష్‌రెడ్డి

లింగాల: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇస్తామని అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పాత రాయవరం, రాయవరం, క్యాంపురాయవరం, దారారం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు మద్యం, డబ్బులతో ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యబాయి, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, శ్రీనివాసరాథోడ్, కొండల్‌రావు, జ్ఞానేశ్వర్‌రెడ్డి, మల్లయ్య, లక్ష్మణ్‌నాయక్, ఇందిరమ్మ, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్

ఉప్పునుంతల: కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని దేవదారికుంటతండాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం తండాకు చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

తాడూరు: నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజాచైతన్యయాత్ర గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇంద్రకల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి సతీమణి డాక్టర్ సరిత జెడ్పీటీసీ రోహిణితో కలిసి ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. సురేందర్‌రెడ్డి, వెంకటయ్య, నరేందర్‌రెడ్డి, మల్లయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఉన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించండి



శ్రీపురంలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి



మన్ననూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్

కందనూలు: అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డి కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నల్లవెల్లి, శ్రీపురం, ఉయ్యాలవాడ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. దశాబ్దకాలంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు.

మన్ననూర్: అచ్చంపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాల్‌రాజ్ స్థానిక కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, నిరంజన్, మల్లయ్య, రవి, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల రూపురేఖలు మారాయని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మాదారంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా లేక నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం కావాలో ఒకసారి ఓటర్లు ఆలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గొల్లకురుమలతో కలిసి డోలు వాయించి ఆకట్టుకున్నారు. వీరారెడ్డి, గోపాల్‌రెడ్డి, జనర్దన్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, రాధా జంగయ్య, గిరినాయక్, పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు మద్దతుగా మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ పట్టణంలోని మారుతినగర్‌తో పాటు పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, కౌన్సిలర్ ఖాజాబీ, రమేష్‌రావు పాల్గొన్నారు.

తెలకపల్లి: నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రిజనార్దన్‌రెడ్డికి మద్దతుగా మండల కేంద్రం పాటు గౌరారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, రాంరెడ్డి, కువలేశ్వర్‌రెడ్డి, మైమూద్ తదితరులు పాల్గొన్నారు.

చారకొండ/ ఉప్పునుంతల: కల్వకుర్తి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా బుధవారం చారకొండ మండలంలోని గోకారంలో ఎంపీటిసి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా ఉప్పునుంతల మండలంలోని కాంసానిపల్లి, పెనిమిళ్ల ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు మద్దతుగా ప్రచారం చేస్తూ బ్రోచర్లను పంపిణీ చేశారు. కట్టా గోపాల్‌రెడ్డి, మోడమోని శ్రీను, జంగయ్య, రాజు, బాలస్వామి, స్వామి ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంతో పాటు కురుమిద్ద, వెంకటాపూర్ గ్రామాలలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్ ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ గోవర్ధన్, కౌన్సిలర్ సూర్యప్రకాష్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



మాదారంలో డోలు వాయిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



అచ్చంపేటలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, నాయకులు

# సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



జెండాలతో స్వాగతం పలికేందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి రాహుల్ సభకు కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరవచ్చారు. పట్టణంలో ప్రధాన రోడ్డు మార్గం కాంగ్రెస్ జెండాలు, సభకు వచ్చిన ప్రజలు, వాహనాలతో నిండిపోయింది. చౌరస్తాలలో భారీ ఎల్‌ఈడీలు ఏర్పాటు చేశారు. దివంగత రాజీవ్‌గాంధీ 1990లో కల్వకుర్తికి వచ్చారు. మళ్లీ 33 ఏళ్లకు ఆయన తనయుడు రాహుల్ గాంధీ కల్వకుర్తికి రావడం సభలో పాల్గొనడంపై కార్యకర్తలు చర్చించుకున్నారు.

చారకొండ: కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విజయభేరి సభకు మండలంలోని జూపల్లి, చంద్రాయన్‌పల్లి, గోకారం, అప్పారెడ్డిపల్లి, జేపల్లి, ఎర్రవల్లి గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు జూపల్లి వెంకట్‌యాదవ్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు మల్లీశ్వరి, వసంత, మాధవి, నాయకులు సాంబయ్య గౌడ్, బాల్‌రాజు, భాస్కర్ రెడ్డి, రామచంద్రి, మల్లయ్య, వెంకటయ్య గౌడ్, రాజు యాదవ్, శ్రీకాంత్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాభేరి సభకు మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. మట్ట వెంకటయ్యగౌడు, సంజీవ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: రాహుల్‌గాంధీ విజయభేరి సభకు కల్వకుర్తి మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. డప్పువాయిద్యాలు, బోనాలతో సభా ప్రాంగణానికి ర్యాలీగా వెళ్లారు.



కల్వకుర్తిలో..



సభకు తరలివెళ్తున్న కార్యకర్తలు